
5

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

■ జోనల్ అధికారులకు శిక్షణా కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 7 డిసెంబర్ 2025 | ■ 14 పేజీలు




# పల్లెల్లో హోరాహోరీ ప్రచారం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ గ్రామాల్లో ముమ్మరంగా 'పంచాయతీ' ప్రచారం ■ ఓట్ల వేటలో అభ్యర్థులు ■ రెండు, మూడో విడతకు ముగిసిన నామినేషన్ల ఘట్టం

■ మొదటి విడత ఎన్నికలు జరగనున్న పంచాయతీల్లో ఊపందుకున్న ప్రచారం ■ జోరు పెంచిన సర్పంచ్ అభ్యర్థులు

■ మందీ మార్బలంతో గ్రామాల్లో ప్రచారం ■ ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మిలాఖత్ ■ బిజీబిజీగా గడుపుతున్న కుటుంబ సభ్యులు

■ వలస ఓటర్లపై అభ్యర్థుల స్పెషల్ ఫోకస్ ■ ఖర్చుకు ఏమాత్రం వెనుకాడని వైనం ■ మందు, విందులతో పల్లెల్లో మకాం

■ అభ్యర్థులకు సండే ఎఫెక్ట్ ■ మధ్యాహ్నం మాంసాహారం.. రాత్రికి మందు ■ ఓటర్లను ప్రసన్నం కోసం పాట్లు

■ మొదటి విడత ఎన్నికల గ్రామాల ఓటర్లకు ఫుల్ దావత్ ■ పోటీ గట్టిగా ఉన్నచోట తెగనున్న పొట్టేళ్లు

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో పల్లెల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. పోటాపోటీగా అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలంటూ వేడుకుంటున్నారు. తాను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అనేక వాగ్దానాలు గుప్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సాధ్యం కాని హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్శించేందుకు యత్నిస్తున్నారు. వ్యవసాయ పనుల సీజన్ కావడంతో పొద్దంతా రైతులు, మహిళలు ఇళ్లల్లో ఉండడం లేదు. వరి నాట్లు వేసేందుకు, పత్తి ఏరేందుకు వెళుతున్నారు. దీంతో అభ్యర్థులు తెల్లవారు జాము ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. మొదటి విడత ఎన్నికలు జరుగనున్నందున ఆ అభ్యర్థులకు నేడు ఆదివారం సందర్భంగా ఖర్చు గట్టిగానే ఉండనుంది. ఇప్పటిదాకా పప్పన్నంతో నెట్టుకువచ్చిన అభ్యర్థులకు.. ఆదివారం చాలా చోట్ల మాంసాహారం పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం చికెన్ రైస్, చికెన్ బిర్యానీ లేదంటే పోటీ గట్టిగా ఉన్నచోట పొట్టేళ్లు తెగనున్నాయి. రాత్రికి మందు దావత్‌లు ఇచ్చేందుకు అభ్యర్థులు రెడీ అవుతున్నారు. ఆదివారం రోజంతా దావత్‌లుసాగనున్నాయి. యువతకు కాటన్లకొద్దీ బీర్లు తీసుకెళ్తున్నారు. రోజూ చీప్ లిక్కర్ తాగేవాళ్లు కూడా బ్రాండ్ మారుస్తున్నారు. బీర్ తాగని వాళ్లు కూడా అవి కావాలంటున్నారు.

10


14

## రాష్ట్ర, దేశ అవసరాలకు సింగరేణి విద్యుత్

■ మార్కెట్ పరంగా పోటీతో నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలి

■ నిర్ణీత సమయంలో మూడో ప్లాంటు పనులు పూర్తి చేయాలి..

■ ఎన్టీపీపీ డైరెక్టర్ తిరుమల్ రావు ■ సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంటు పనుల పరిశీలన

రాష్ట్ర, దేశం విద్యుత్ అవసరాలు తీర్చడానికి సింగరేణి సంస్థ మరో ముందడుగు వేస్తూ కొత్తగా 3వ ప్లాంటు నిర్మిస్తోందని సింగరేణి డైరెక్టర్ తిరుమల్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంటును శనివారం ఆయన సందర్శించారు. ఎన్టీపీపీ విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మించనున్న 800 మెగావాట్ల ప్లాంటు పనులను పరిశీలించారు.

## టూరిజం అభివృద్ధికి చర్యలు

రాష్ట్ర అడిషనల్ పీసీసీఎఫ్ రత్నాకర్ జోహారి

అటవీ సంపదవృద్ధి, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర అడిషనల్ పీసీసీఎఫ్ రత్నాకర్ జోహారి తెలిపారు. అటవీ ప్రాంతాలను పరిశీలించేందుకు జిల్లాలో పర్యటించిన ఆయన శనివారం అటవీశాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు.





2

## హోంగార్డుల సేవలు కీలకం

■ హోంగార్డ్‌ల పనితీరు ప్రశంసనీయం

■ మొదటిసారి హోంగార్డులకు ఆరోగ్య భద్రత

■ దినసరి వేతనం రూ.1000కి పెంపు..

■ సిబ్బందికి రూ.5 లక్షల ప్రమాద బీమా

■ హోంగార్డుల సంక్షేమానికి కృషి చేస్తా

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పోలీసు వ్యవస్థలో హోంగార్డుల పాత్ర కీలకమైందని, పోలీసులతో సమానంగా వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ పరేడ్ మైదానంలో హోంగార్డు అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొని హోంగార్డుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పలువురు హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



## అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రజా పాలన

■ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

■ కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ..

■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## అమ్మ బాబోయ్.. బెంబేలెత్తిస్తున్న బెబ్బులి

■ దస్తురాబాద్ అటవీ ప్రాంతంలో సంచారం

■ అడవిలోకి వెళ్లవద్దు.. అటవీశాఖ అధికారులు

■ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



# శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర ముఖ్యమైంది

- జిల్లాలో హోంగార్డ్‌ల పనితీరు ప్రశంసనీయం
- మొదటిసారిగా హోంగార్డులకు ఆరోగ్య భద్రత
- దినసరి వేతనం 920 నుండి 1000కి పెంపు
- సిబ్బందికి ఐదు లక్షల ప్రమాద బీమా
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** జిల్లా పోలీస్ సిబ్బందితో సరి సమానంగా విధులు నిర్వర్తిస్తూన్న హోంగార్డు సిబ్బందికి 63వ హోంగార్డు రైజింగ్ డే శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు హెూంగార్డు భూమన్న పరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ మహిళా సిబ్బందితో కూడిన మూడు ప్లాటూన్‌లతో జిల్లా హెూంగార్డు బృందం అద్భుతమైన పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని అందజేశారు. నిజానికి ఈ హెూంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 డిసెంబర్ 6వ తేదీన భారత ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీని హెూంగార్డు రైజింగ్ డేగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సివిల్ పోలీసు కానిస్టేబుల్స్ తో సరి సమానంగా విధులు నిర్వహిస్తూ తనదైన ప్రతిభ చాటుతూ, జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలలో తన వంతు పాత్ర పోషిస్తున్న హెూంగార్డులను అభినందించారు. జిల్లా హెూంగార్డు సిబ్బంది ప్రతి పోలీస్ స్టేషన్‌లో, బందోబస్తు నందు, కార్యాలయంలో, ఉత్తమమైన ప్రతిభ కనబరిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం హెూంగార్డు సిబ్బందికి దినసరి వేతనం రూ 920 నుండి 1000 రూపాయలకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా జిల్లా పోలీసు హెూంగార్డు చరిత్రలో మొట్టమొదటిసారిగా జిల్లా హెూంగార్డు సిబ్బందికి ఆరోగ్య భద్రత కార్డులను అందజేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం నూతనంగా ప్రమాద బీమా ప్రభుత్వం ద్వారా ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సాలరీ ప్యాకేజీ ద్వారా ప్రైవేటు బ్యాంకు సహకారంతో రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు ఉద్యోగి మరణిస్తే 30 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. హెూంగార్డు సిబ్బంది ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ పథకాలు మరియు మ్యూచువల్ ఫండ్స్ లాంటి సేవింగ్స్ పథకాలలో చేరాలని సూచించారు. సిబ్బంది విధులలో చురుకుతనం కనపరచిన ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన 16 మంది హెూంగార్డ్ పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని, నిజాయితీతో విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్‌డిఎస్‌పి ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటి, మురళి, శ్రీకాంత్ హెూంగార్డ్ ఆర్ఐఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు రాకేష్, గబ్బర్ సింగ్, ఆశన్న, హెూంగార్డు సిబ్బంది సురేందర్ పాల్గొన్నారు.



# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**మామడ, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షకులు అందిస్తున్న శిక్షణ సరళిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర కీలకమని తెలిపారు. మండలాల వారిగా పీఓలకు, ఎపిఓలకు ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. పిఓ లు బాధ్యతాయుతంగా తమ విధులు పూర్తిచేయాలన్నారు. పీఓలకు ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. అధికారులకు సమయ పాలన, క్రమశిక్షణ అత్యంత కీలకమని చెప్పారు. ఎన్నికల విధులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో, ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని వివరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి అధికారులకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా పైఅధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులపై పీఓలకు పలు ప్రశ్నలు అడిగారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థుల ఉపసంహరణ, జాబితా

# ప్రచురణలో జాగ్రత్తలు తీసుకోవాలి

## గూగుల్ మీట్ ద్వారా రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ రాజర్షి షా ఆదేశం

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** అభ్యర్థుల ఉపసంహరణ, ప్రచురణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రెండవ, మూడవ విడత మండలాల గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ -1 అధికారులకు, సిబ్బందికి శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత మండలాల గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఈ రోజు అభ్యర్థుల ఉపసంహరణకు చివరి రోజు అయినందున పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు వహించాలని స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా మూడవ విడత పంచాయితీ ఎన్నికల స్క్రూటినీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఏమైనా సందేహాలు ఉంటె రిటర్నింగ్ అధికారికి అందించిన సమాచార పుస్తకం ద్వారా మాస్టర్ ట్రైనర్, అధికారులకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పుస్తకంలోని పంచాయితీ రాజ్ చట్టం నిబంధనను అనుసరించాలని ఎన్నికల ప్రక్రియ నిర్వహణ చేపట్టాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డీఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, రిటర్నింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, తహసిల్దార్లు, ఎంపిఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** శనివారం జడ్పీ సమావేశ మందిరంలో రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు మండలాల అలాట్మెంట్‌కు రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకన్న, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన

# రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

## ఆయేషా మస్రత్ ఖానం



**ముథోల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మండలంలోని తరోడలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ఎన్నికల పరిశీ లకులు ఆయేషా మస్రత్ ఖానం ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగడంతో ఈ సందర్భంగా క్లస్టర్ లోని ఆర్వో ఏఆర్వోలకు సంబందిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే ఆన్లైన్లో సంబంధిత నామినేషన్ దారుల పేర్లను పొందుపరిచారా ఎలా జరుగుతున్నాయని విషయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రతిది క్షుణ్ణంగా పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో లవకుమార్, ఎంపీవో శివకుమార్ సూపరింటెండెంట్ అశోక్‌తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

న్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగడం తో ఈ సందర్భంగా క్లస్టర్‌లోని ఆర్వో, ఏఆర్వోలకు సంబందిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే ఆన్‌లైన్‌లో సంబంధిత నామినేషన్ దారుల పేర్లను పొందుపరిచారా ఎలా జరుగుతున్నాయని విషయంపై అడిగి తెలుసుకున్నారు. ప్రతిది క్షుణ్ణంగా పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో లవకుమార్, ఎంపీవో శివకుమార్ సూపరింటెండెంట్ అశోక్‌తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

# విత్తన చట్టాలపై అభ్యంతరాలు తెలపండి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** భారత ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న విత్తన చట్టాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో నూతన విత్తన చట్టాలపై డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త విత్తన చట్టాలపై జరిగే మార్పులను వివరిస్తూ సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 11 లోపు లిఖిత పూర్వకంగా భారత రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈమెయిల్ లేదా జిల్లా వ్యవసాయ కార్యాలయానికి పంపించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు మనోహర్ మిలింద్ కుమార్ ఉన్నారు.



# ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..




**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మ విశ్వాసం మహిళల్లో పెరగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మహిళలపై హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు జరుగుతున్న అంతర్జాతీయ ప్రచారోద్యమం నేపథ్యంలో, సఖి కేంద్రం, జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలపై హింస నిర్మూలన కోసం సమాజమంతా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబం నుంచి కార్యాలయం వరకు ప్రతి స్థాయిలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వంతో పాటు సమాజ పౌరుల బాధ్యత అని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాలు కేవలం రూపచిత్రాలుగా కాకుండా, ప్రతి ఒక్కరి ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చే దిశగా సాగాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులై తమ హక్కులపై అవగాహన పెంచుకున్నప్పుడే నిజమైన సామాజిక మార్పు సాధ్య



మవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరంపై వెంటనే సహాయం పొందేందుకు సఖి కేంద్రం, మహిళా హెల్ప్‌లైన్ 181 వంటి సేవలను వినియోగించుకో వాలని మహిళలకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలికలు వివిధ హోదాల్లో మహిళలు నిర్వర్తించే బాధ్యతలను ప్రతిబింబించే ప్రదర్శనలు అందించారు. కోలాం ఆశ్రమోన్నత బాలికల



పాఠశాల విద్యార్థినులు బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు మహిళలు ఎదుర్కొనే సవాళ్లు, వాటిని అధిగమించే ధైర్యాన్ని నాటిక రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సలోని, డీడబ్ల్యుఓ మిల్కా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నాగేశ్, సీడబ్ల్యూసీ ఛైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారతదేశానికి రాజ్యాంగం అందించారని, మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని, న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా ఎన్నో పదవులలో దేశానికి సేవలు అందించారని తెలిపారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించుకోవడం జరిగిందని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## సామాజిక న్యాయానికి
# పునాదులు వేసిన అంబేద్కర్

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయ నేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా నివాళులర్పించారు. శనివారం ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి, విగ్రహానికి అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యానికి శాశ్వత పునాదులు వేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఇండియన్ కాన్స్టిట్యూషన్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా, వివిధ ఉన్నత పదవుల్లో ఉన్నప్పుడు దేశ నిర్మాణానికి క్రాంతిదాయక మార్గదర్శకాలు చూపించారన్నారు. ఆర్టికల్ 14 ద్వారా సమానత్వ హక్కు, స్వేచ్ఛ, న్యాయం అందరికీ చేరేలా చేసిన అంబేద్కర్ సేవలు అపారమని కలెక్టర్ పేర్కొన్నారు. దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు ఇచ్చిన చారిత్రాత్మక నిర్ణయం ఆయనదేనని, భారత రాజ్యాంగం నేడు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలవడం కూడా అంబేద్కర్ దూరదృష్టి కారణంగానే జరిగిందన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికి రాజ్యాంగ మార్గాన్ని నిజాయితీగా అనుసరించాల్సిన అవసరం ఉందని, జిల్లాను అభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఈడి మనోహర్ పాల్గొన్నారు.



# బెదిరింపు లేఖపై దర్యాప్తు చేస్తున్నాం







- పంచాయతీ ఎన్నికలో స్వేచ్ఛగా పాల్గొనాలి
- ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి
- బెదిరింపు లేఖపై దర్యాప్తు చేస్తున్నాం
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్

**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని ఎస్పీ నితికా పంత్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మా ట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలపరిచే లక్ష్యంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరగడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, శాంతిభద్రత పరిస్థితులను పర్యవేక్షించడం, ఎన్నికల సమయంలో అసాంఘిక, అవాంఛనీయ చర్యలను అరికట్టడం ఫ్లాగ్‌మార్చ్ ఉద్దేశమని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదన్నారు. డబ్బు, మద్యం, బహు మతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మూడు ప్రధాన చెక్ పోస్టుల ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వాహిదుద్దీన్, సీఐలు ప్రేంకుమార్, కుమార స్వామి, ఎస్ఐలు సందీప్, కల్యాణ్ పాల్గొన్నారు.

**కల్వాడలో పోలీసుల కవాతు...**
దహెగాం మండలం కల్వాడ గ్రామంలో శనివారం కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు విక్రమ్, సందీప్ పాల్గొన్నారు.

**దళం పేరుతో బెదిరింపు ఘటనపై విచారణ...**
అధైర్యపడకుండా స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనాలని కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదుద్దీన్ అన్నారు. చింతలమానేపల్లి మండలం రన్‌వెల్లి గ్రామంలో దళం పేరుతో బెదిరింపు ఘటనలో ఆయన విచారణ జరిపారు. సర్పంచ్ అభ్యర్థి దర్శన మామ బాపు ను దళం పేరుతో తుపాకీ గురిపెట్టి లేఖ ఇచ్చిన సందర్భంగా విచారణను ముమ్మరం చేశారు. బాపును పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నింది తుడి ఆనవాళ్లు ఎలా ఉంటాయో అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొనా లని తాము అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుం టామని భరోసా ఇచ్చారు. కౌటాల సీఐ సంతోష్‌కుమార్, ఎస్సైలు నరేష్ ఆ దారిలో వెళ్లే సీసీ కెమెరాలను పరిశీలించి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ భరోసా ఇచ్చారు.

**సర్పంచ్ అభ్యర్థికి గన్‌తో బెదిరింపు..**
ఓ సర్పంచ్ అభ్యర్థికి నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని గుర్తు తెలియని వ్యక్తి గన్‌తో బెదిరించడం కలకలం సృష్టించింది. చింతలమానేపల్లి మండలంలోని రణవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న జాడిదర్శన రణవెల్లి గ్రామ సర్పంచ్‌గా నామినేషన్ దాఖలు చేసింది. అయితే శనివారం ఉదయం సదరు మహిళ అభ్యర్థి మామైన బాపు ఉదయం పనిమీద బయటకు వెళ్లగా గుర్తు తెలియని ఓ వ్యక్తి స్కూటీపై వచ్చి.. దళం పేరుతో ఓ లెటర్ ఇచ్చారు. నామినేషన్ వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే ప్రాణహాని ఉందని గన్‌తో హెచ్చరించగా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# కాగజ్‌నగర్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్




**ఎన్నికలకు ప్రజలు సహకరించాలి - జిల్లా ఎస్పీ నితికా పంత్**

**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతి, భద్రతల పరిరక్షణను మరింత బలంచే లక్ష్యంతో శనివారం కాగజ్‌నగర్ పట్టణంలో పోలీసు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాల్లో మార్చ్ కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరగడానికి పోలీస్ భద్రత పూర్తిచేసినట్లు తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, శాంతి పరిస్థితులను పర్యవేక్షించడం, ఎన్నికల సమయంలో అసాంఘిక అవాంఛనీయ చర్యలను అరికట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజ భద్రతకు భంగపరిచే ఏ చర్యలకైనా జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. డిఎస్పి వాహీదుద్దీన్, సిఐలు ప్రేమ్ కుమార్, కుమారస్వామి, ఎస్సైలు సుధాకర్, సందీప్, కళ్యాణ్, సందీప్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కాంటా చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సమితి కార్యదర్శి రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ సహకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ జిల్లా సమితి సభ్యులు దాసరి శ్రీధర్, కొంకుల రాజేష్, రత్నం రాజం,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ



**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

నాసా కోసం ప్రాజెక్ట్ సిద్ధం చేసిన మంచిర్యాల లక్ష్మీనగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను డీసీపీ ఎగ్గడి భాస్కర్ అభినందించారు. ప్రాజెక్ట్ సిద్ధం చేయడానికి విద్యార్థులకు ఉపయోగపడే నాసా కిట్లను శనివారం డీసీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అయూబ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీ చైతన్య నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు నాసా ప్రాజెక్టులకు తమ పేర్లను నమోదు చేసుకుంటారని, ఈ ఏడాది సైతం పోటీ పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ శ్యామ్, నాసా ఇంచార్జ్ స్వాతి, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జన్నారం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం జన్నారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటీ మల భరత్ కుమార్, సంఘం నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రం రాజారాం రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దు మ్మల రమేష్, ఇందయ్య, ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

42 శాతం బీసీ రిజర్వేషన్ జరగకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని తీవ్ర మనస్తాపం చెందిన బీసీ నాయకుడు సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్య చేసుకుని ప్రాణత్యాగం చేయడం జరిగిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు నిరసనగా శనివారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించే నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని బీసీ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడే ముందస్తు అరెస్టు చేసి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి ఈశ్వర చారిది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అన్నారు. బీసీ రిజర్వేషన్ ఇస్తామంటూనే రేవంత్ రెడ్డి తడిబట్టతో బీసీల



గొంతు కోశారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ బీసీ జేఏసీ నాయకులు వైరాగడే మారుతీ పటేల్, నాగోశే శంకర్, పొన్నాల నారాయణ, పురుషోత్తం బాలేష్, లోబడే లాహుకుమార్, బొట్టుపల్లి ప్రశాంత్, సిరికొండ సాయి కృష్ణ, రవికాంత్, శెండే నాందేవ్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం



**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రిటైర్డ్ కార్మికులకు రూ.10 వేల కనీస పెన్షన్ ఇవ్వాలని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి శనివారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. సింగరేణి సంస్థలో ముందు నుంచి నాలుగు దశాబ్దాల పాటు పనిచేసి సంస్థ అభివృద్ధి కోసం పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి, కోల్ ఇండియా విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ. 10 వేలు ఇవ్వాలని, దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చూడాలని పెద్దపెల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం హర్షనీయమని సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అన్నారు. 1998లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి కృషి వల్లనే సింగరేణి, కోల్ ఇండియాలో మూడవ బెనిఫిట్ గా దాదాపు ఆరు లక్షల పైచిలుకు మంది బొగ్గు విశ్రాంత ఉద్యోగులు ఈ రోజున కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్నారని పేర్కొన్నారు, కానీ గత అగ్రిమెంటులో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా పెన్షన్ పెంచాలని ఒప్పందం ఉన్న, కేంద్ర ప్రభుత్వం కానీ, కోల్ ఇండియా యజమాన్యం కానీ, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు కానీ ఒక పైసా కూడా పెంచిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో వేలాది మంది విశ్రాంత ఉద్యోగులకు రూ. 350, రూ. 500 నుంచి వెయ్యి రూపాయల మాత్రమే పెన్షన్ పొందుతున్నారని, దీంతో వారి కుటుంబాలు మనగడ ఎలా సాగుతుందో ఒకసారి కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యజమాన్యం, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు మానవత దృష్టితో ఆలోచించి 28 ఏండ్ల నుంచి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను పెంచే విధంగా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు గూడ రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, చిప్పరామ స్వామి, మామిడాల సత్యనారాయణ, కోట చంద్రమౌళి, అడిచెర్ల రాజేశం, వనాస లింగయ్య, మునిమడుగుల రాజయ్య, బాబు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీ, టూరిజం అభివృద్ధికి చర్యలు: ఏపీసీసీఎఫ్

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

అటవీ ప్రాంతంతో పాటు టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అడిషనల్ పీసీసీఎఫ్ రత్నాకర్ జవరి అన్నారు. ఆదిలాబాద్‌లో అటవీ ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పరిధిలో టైగర్ ఏర్పాటుకు గ్రామాలను గుర్తించామన్నారు. పులుల సంరక్షణతో పాటు ఎకో టూరిజాన్ని పెంచేలా కృషి చేస్తామన్నారు.

## దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన మహనీయుడు

**అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు పలువురు దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏ దేశంలో లేనటువంటి ఎన్నో భిన్న సంస్కృతులు, భాషలు ఉన్న దేశానికి అన్ని వర్గాలకు న్యాయం రాజ్యాంగాన్ని అందించారన్నారు. ఆ రాజ్యాంగం స్ఫూర్తితోనే ప్రస్తుతం భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా పయనిస్తుంద న్నారు. ఆయన చూపిన మార్గంలోనే ప్రస్తుత మోడీ ప్రభుత్వం నడుస్తూ పంచశీల తీర్థాల అభివృద్ధికి, ఆయన ఆశయ సాధనకు పాటుపడు తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ హక్కులను పొందాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు
- సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

అధికారులు సమన్వయం చేసుకొని ఎన్నికలు సమర్థవంతంగా ప్రశాంతవాతారణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో మూడు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకులు, జోనల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఎన్నికల సూక్ష్మ పరిశీలకులులకు ఒక గ్రామ పంచాయతీ కేటాయించడం జరుగుతుందని, ఆ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించి పరిశీలన చేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క మైక్రో అబ్జర్వర్ 28 కాలం ప్రొఫార్మాను విధిగా నింపాలని, పోల్ డే రోజు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలన్నారు. ఎలక్షన్ నిర్వహణను పూర్తి అవగాహన చేసుకుని జరిగె ప్రతి అంశాన్ని నమోదు చేసి ఎన్నికల సాధారణ పరిశీలకులకు పంపించవలసి ఉంటుందని సూచించారు. పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నిక ప్రక్రియ పూర్తయి రిసెప్షన్ సెంటర్‌కు వెళ్లేంత వరకు విధులు నిర్వహించవలసి ఉంటుందని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి రోడ్ల మరమ్మత్తులను పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జోనల్ అధికారులకు 9 నుండి 10 పోలింగ్ కేంద్రాలు కేటాయించడం జరుగుతుందని, తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు జరిగేలా చూడాలన్నారు. ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలతో సమన్వయము చేసుకుంటూ, పోటీ చేసే అభ్యర్థులను కలిసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. వీటితో పాటు ఫొటో ఓటర్ స్లిప్‌ల పంపిణీ నిర్వహణ, పోటీ అభ్యర్థులు ఖర్చుల వివరాలు సంబంధిత అధికారులకు పంపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులుటి. వెంకన్న, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఏకగ్రీవ సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలం లోకల్ వెల్మల్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చాత్రి గంగాధర్, ఉప సర్పంచ్ జక్క ప్రశాంత్, వార్డు మెంబర్‌లు దేశెట్టి పోషెట్టి, బెల్లాల రాజేశ్వర్, జక్క పల్లవి నితీష్, చాత్రి భారతీ భీమేష్, గడ్చంద పవన్ కుమార్, సుంకరి లక్ష్మీ చిన్నయ్య, చాత్రి దివ్య గంగయ్యలు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, తాజా మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డితో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలు చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భారత రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతిభారత పౌరుడు విధిగా చదవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఆయన వెంట అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మేష సతీష్, నేరెళ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ ఖాన్, మాజీ మున్సిపల్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రాజుర సత్యం, అంకం రాజేందర్,



నిమ్మల రమేష్ ,కావాలి సంతోష్, షౌకత్ పాషా, నేత శ్యామ్, దేవతి రాజేశ్వర్, జన్నారపు శంకర్, షబ్బీర్ పాష, కిషోర్ నాయక్, అమానుల్లా ఖాన్, జహీర్, తదితరులున్నారు.




## 21న జాతీయ లోక్ అదాలత్

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జాతీయన్యాయ సేవ సంస్థ పిలుపు మేరకు ఈనెల 21న నిర్వహించనున్న జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి అన్నారు. శనివారం న్యాయమూర్తి రాధిక, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి అదాలత్‌లతో కేసుల పరిష్కారం తదితర అంశాలపై పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. చిన్న చిన్న కేసులతో పాటు కుటుంబ సమస్యలకు కేసులు పరిష్కరించేందుకు దీన్ని వినియోగించుకోవాలని దీనిపై బాధితులకు పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రజలు లోక అదాలకు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నియమావళిని పాటించాలి

### వ్యయ పరిశీలకులు విజయ

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని వ్యయ పరిశీలకులు విజయ అభ్యర్థులకు సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో ఆమె మాట్లాడుతూ, పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని అనుసరించి తప్పనిసరిగా వారి వ్యాయాలను తెలియజేయాలని తెలిపారు. సహాయ వ్యయ పరిశీలకులకు రోజువారిగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలని చెప్పారు. లేనిపక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి అభ్యర్థులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు.

## అంబేద్కర్ కృషి వల్లే ప్రజలకు హక్కులు

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశల సాధనకు ఆమ్ ఆద్మీ పార్టీ కృషి చేస్తుందని జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజలకు రాజ్యాంగం పరమైన హక్కులు విధులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వినోద్ సాదిక్ వంశీ పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు ఉండకూడదు



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల అప్పీళ్లకు సంబంధించి వివరాలను, మూడు దశల్లో కలిపి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు దాఖలైన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు సమాచారం అందివ్వడంలో తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నికల కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన



వాహనాలను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు అందరికీ గుర్తింపు కార్డులను ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈవో శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాల పరిశీలన

**ముథోల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తానూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఈ నెల 17న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటా పోటీగా నామినేషన్‌లను దాఖలు చేయడంతో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మండలంలో మొత్తం జీపీలు 20 ఉండగా సర్పంచ్లకు 160 వార్డు సభ్యులకు 508 నామినేషన్ దాఖలు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు తాము పోటీలో ఉన్నామని పేర్కొంటూ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన శనివారం నిర్వహించారు. ఆయా కేంద్రాలను జిల్లా ప్రత్యేక పరిశీలకులు ఆయేషా మస్రుత్ ఖాన్ పరిశీలించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు

## ఈశ్వర చారికి కొవ్వొత్తులతో నివాళి



**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడంలో అన్యాయం చేస్తున్నారనే ఆవేదనతో మనస్థాపం చెందిన బీసీల ముద్దుబిడ్డ సాయి ఈశ్వరచారి ఆత్మ బలిదానం వృధా పోదని మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి చౌక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారికి ఘన నివాళులు అర్పించారు. 42 శాతం కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని బూటకపు హామీ ఇవ్వడంతో మనస్థాపం చెంది తన ప్రాణాలను బలిదానం చేయడంపై యావత్ బీసీ సంఘాలు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించాయి. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆడలో ఏకగ్రీవ పంచాయతీ

**జైనథ్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్వగ్రామమైన జైనథ్ మండలం ఆడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సర్పంచ్‌తో పాటు 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ మహిళకు రిజర్వ్ అయిన సర్పంచ్ పదవికి కురుసాంగే నిర్మల సీతారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు, బీజేపీ నేత పాయల్ శరత్ ఏకగ్రీవమైన వారిని ఘనంగా సత్కరించారు.



# ఎన్నికలను వేలం పాట ద్వారా నిర్వహించడం చట్టరీత్యా నేరం







**బోథ్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రానున్న పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం బోథ్ నియోజకవర్గంలోని పలు సున్నితమైన గ్రామాలైన సోనాల, కనుగుట్ట, కౌట - బి. ధన్నూర్, బి.బోథ్ గ్రామాలను సందర్శించి ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎవరి బలవంతం ఓటు పై ఉండకూడదని అన్నారు. ఎన్నికలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయకూడదని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టిన వారిపై పోలీసు చర్యలు తప్పవన్నారు. ఇటీవల బోథ్ మండలానికి చెందిన ఓ యువకుడికి అగ్ని వీర్‌లో ఉద్యోగం వచ్చిందని కానీ అతనిపై కేసు ఉండడంతో ఉద్యోగం కోల్పోయాడని కావున యువకులు కేసులలో ఇరుక్కొని బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని యువకులకు సూచించారు. ఎన్నికలను వేలంపాట ద్వారా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, వీడీసీల జోక్యం ఎన్నికలలో ఉండకూడదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల వద్ద సూచించబడిన నియమాలను పాటించాలని తెలిపారు. గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఎన్నికలలో ఓటుకు మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అని, ఎక్కడైనా అక్రమ మద్యం పంచుతున్నట్లు సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా సమాచారం అందించాలి అని, డబ్బులకు, వస్తువులకు ఓటు హక్కు తో ప్రలోభ పడరాదు అని తెలిపారు. ఎన్నికలలో కేసులు నమోదు చేయబడిన తర్వాత యువత భవిష్యత్తు సక్రమంగా ఉండదని తెలిపారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల సభలకు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలలో ఓటుకు మద్యం, బహుమతులు ఇవ్వడం నేరం అని, ఎక్కడైనా అక్రమ మద్యం పంచుతున్నట్లు సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో యువతతో పాటు రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. సోనాల, బోథ్ గ్రామాలలో ప్రత్యేక స్పెషల్ పార్టీ బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐగురు స్వామి, ఎస్సై సాయి సిబ్బంది పాల్గొన్నారు.

- ఎన్నికల్లో ప్రలోభాలకు గురి కావొద్దు
- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పూర్తి చేయాలి
- రెచ్చగొట్టే వ్యాఖ్యలను పోస్టు చేయవద్దు
- ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# నేటి నుంచి సీఐటీయూ రాష్ట్ర మహాసభలు

**భీమారం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
నేటి నుంచి 9వ తేదీ వరకు మెదక్‌లో జరుగనున్న సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభల పోస్టర్లను శనివారం మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా సీఐటీయు మండల నాయకురాలు రంగు సరిత మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరమే ధ్యేయంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ అని, కేంద్రంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దానికి సహకరించడం చాలా దారుణమన్నారు. బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను రద్దు చేస్తూ, కార్పొరేట్ కంపెనీలకు,




పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ చట్టాలను తెచ్చారన్నారు. మెదక్‌లో జరిగే ర్యాలీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు అనసూర్య, గురువమ్మా, విజయ పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలి




## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి. జి.మధు, ఇన్స్పెక్టర్‌లు ఎం.స్వామి, ఎన్.కిరణ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 3వ తేది నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుడు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంమును తనిఖీ చేసిన కలెక్టర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రతినెలా తనిఖీలలో భాగంగా శనివారం స్థానిక శాంతినగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పలువురు ప్రధాన పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. గోదాములలో ఈవీఎంలు సరిగా ఉన్నాయా లేదా ఏదైనా సమస్యలు తలెత్తాయా అన్న కోణంలో తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాముల వద్ద ఉన్న భద్రతా సిబ్బందితో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ శ్యామల దేవి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఉన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

**సారంగాపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ సామల పద్మ వీరయ్య తన అనుచరులతో బీజేపీని వీడి నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారిని శ్రీహరిరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.






# సీఎం సభలో సొంత పార్టీ కార్యక్రమంలా వ్యవహరించిన ఎమ్మెల్యే

- ప్రజా సమస్యలపై ప్రశ్నించని పాయల్ శంకర్ తీరుపై మాజీ మంత్రి జోగు రామన్న మండిపాటు

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాకు వచ్చిన సీఎంను ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సింది పోయి, ప్రభుత్వ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ సొంత పార్టీ కార్యక్రమంలా నడుచుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల పక్షాన పోరాడటం నేర్చుకోవాలని ఆయన సూచించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోగు రామన్న ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాష్ట్ర బీజేపీ నేతలంతా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే.. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాత్రం ముఖ్యమంత్రిని ఎందుకు పొగుడుతున్నారని, బీజేపీ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చనే తాను లేవనెత్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా కార్యాలయం ప్రారంభించి ఢిల్లీలో పైరవీలు చేస్తున్న విషయాన్ని ఆ పార్టీ అగ్రనేత బీ.ఎల్ సంతోష్ శ్రేణులతో చర్చించారని, ఆ బీజేపీ ఎమ్మెల్యే ఎవరన్న విషయం సదరు పార్టీ నేతలందరికీ తెలుసని మాజీ మంత్రి పేర్కొన్నారు. తన వ్యక్తిత్వం గురించి ఆదిలాబాద్ ప్రజలందరికీ తెలుసనీ, ఎటువంటి అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసమే పని చేశానని తెలిపారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యాపారులతో భూములు కొనిపించడంతో ప్రస్తుతం వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. సీసీఐ ను కేంద్రమే పునఃప్రారంభిస్తుద్నని గతంలో కేంద్ర మంత్రి హెచ్.డీ కుమార స్వామి స్పష్టమైన హామీ ఇచ్చారని, ప్రస్తుతం పరిశ్రమను ప్రైవేటు పరం చేసేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనూ స్వంత పార్టీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే నయవంచనకు గురి చేశారని ఆరోపించారు. బీజేపీ పార్టీ కార్యాలయ నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని, కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేశారని మండిపడ్డారు. రాజకీయాల్లో వ్యక్తిగత విషయాలను ప్రస్తావనకు తీసుకురాకుండా హుందాగా ప్రవర్తించాలని హితభోద చేశారు. ఈ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాజీ మంత్రి జోగు రామన్న రాజకీయంగా మాటల యుద్ధానికి తెర లేపడమే కాకుండా.. వ్యక్తిగతంగా దూషించుకోవడం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది. సీఎం రేవంత్ రెడ్డికి నువ్వు బ్రోకర్ వా అంటూ జోగు రామన్న విమర్శలు చేయగా.. నీ అక్రమ సంబంధాలు రాసలీలలు సీడిలు ఉన్నాయని అవి పార్సెల్ చేస్తానంటూ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇరు పార్టీలకు చెందిన శ్రేణులు.. వీరికి సంబంధించిన పాత వీడియోలను ప్రస్తుతం మాటల యుద్ధానికి తెరలేపిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వైరల్ చేస్తున్నారు. దీంతో ఆదిలాబాద్‌లో ఈ రాజకీయ రచ్చ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.



## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**లక్షెట్టిపేట, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వివిధ గ్రామ పంచాయతిల సర్పంచ్, వార్డు సభ్యలకు జరిగే ఎన్నికలలో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులకు, స్టేజ్ -2 రిటర్నింగ్ అధికారులకు ఈ నెల 11 న జరగబోవు 2వ సాధారణ ఎన్నికల దృష్ట్యా శనివారం స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో రెండవ విడుత శిక్షణా తరగతులను, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి సేకరణ, ఓటింగ్ కార్యవిధానం గురించి రిటర్నింగ్ అధికారుల ఎన్నికల కార్యవిధానం పై శిక్షణ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, తహసిల్దార్ ఎ.దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో శనివారం టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు రెవెన్యూ, ట్రెజరీ, హాస్టల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వెటర్నరీ, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్న 50 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవోస్ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి పాల్గొన్నారు.

## లోకేశ్వరం మండలంలో రెండు పంచాయతీలు ఏకగ్రీవం

**లోకేశ్వరం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని నరసింహ నగర్ తండా, సేవాలాల్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిత్వాలకు వార్డ్ మెంబర్ అభ్యర్థిత్వలకు ఒక్కటి చొప్పున నామినేషన్‌లు రావడంతో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో బిజెపి నాయకులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ నివాసానికి చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. నరసింహనగర్ తండా సర్పంచ్‌గా జాదవ్ పార్వతి రాజేష్ బాబు, ఉప సర్పంచ్‌గా ఆడే బలిరామ్,సేవాలాల్ తండా సర్పంచ్‌గా రాథోడ్ సాయినాథ్,ఆడే సందీప్‌లు ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే రామరావ్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ గిరిజన అభివృద్ధికి పాటుపడతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం సంతోషకరమని అన్నారు. రెండు గ్రామ పంచాయతీలకు సిడిఎఫ్ కింద చెరో 5 లక్షల రూపాయల నిధులిస్తామని ప్రకటించారు. బిజెపి సర్పంచ్ ఏకగ్రీవమైన చోట గ్రామ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల నిధులు ఇవ్వనట్లు చెప్పారు. గ్రామస్తులు మండల నాయకులు, యువకులు మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు ఉన్నారు.



## ఈశ్వర చారి ఆత్మహత్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలే కారణం




**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర వల్లే బీసీ రిజర్వేషన్ అమలు కాలేదని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌పై మన స్థాపంలో ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి ఆత్మహత్యను నిరసిస్తూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల బీసీ రిజర్వేషన్ అమలు కాలేదని.. దీంతో ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని వీడి.. ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.



## ఘనంగా పోలీస్ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

### పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పోలీస్ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీస్ ఆర్మ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, ఏఎస్పీ చిత్తరంజన్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ వ్యవస్థలో హెూంగార్డులు కీలకమైన భాగస్వాములు, శాంతిభద్రతల పరిరక్షణలో వారు పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజల భద్రత, విపత్తుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, నేర నియంత్రణ, పోలీస్ బలగాలకు అవసరమైన సహకారం అందించడంలో హెూంగార్డులు చూపుతున్న క్రమశిక్షణ, విధేయత, నిబద్ధత పట్ల ప్రశంసలు కురిపించారు. హెూంగార్డులు ఎల్లప్పుడూ ముందుండి విధులను నిర్వర్తించడం, పండుగలు, ఎన్నికలు, విశేష కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజాసేవలో తమ వంతు పాత్రను నిర్వర్తించడం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో బలాన్ని అందిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. హెూంగార్డుల యొక్క సంక్షేమం గురించి పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భం గా విధుల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన హెూంగార్డులను గుర్తింపుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఎఎస్పీ చిత్తరంజన్, ఆర్.ఐ హెూమ్ గార్డ్స్ విద్యాసాగర్, ఆర్.ఐ అడ్మిన్ వామనమూర్తి, ఆర్.ఐ అంజన్న, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై సమావేశం

**బోథ్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బోథ్ మేజిస్ట్రేట్ కుంభ సందీప్ అధ్యక్షతన శనివారం కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశారు. 21న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై చర్చించారు. కేసుల పరిష్కారం, ప్రజలకు న్యాయం సులభంగా చేరుకునే విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కేసులు

- ప్రజలు సంయమనం పాటించాలి
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు
- సోషల్ మీడియాపై పోలీసుల ప్రత్యేక నిఘా
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో సున్నితమైన వాతావరణం నెలకొల్పబడి ఉంటుందని సోషల్ మీడియాలో వర్గాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన వారిపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. జిల్లాలో సోషల్ మీడియా నందు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా నందు ప్రెస్ మీట్ నిర్వహిస్తూ ఒక వర్గానికి చెందిన వ్యక్తులు ఇతర వర్గాల కు చెందిన ఫోటోలను, ఆడియోలను, వీడియోలను, వాట్సాప్ నందు, ఇన్‌స్టాగ్రామ్ నందు, ఫేస్బుక్ నందు ఫార్వర్డ్ చేస్తూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తేల వ్యవహరించిన వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉందని, సభలు సమావేశాలు ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు సంయమనం పాటించాలని ఎలాంటి వదంతులను నమ్మవద్దని రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారి మాటలకు రెచ్చిపోయి ఎలాంటి చర్యలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పత్రికా ప్రకటనల ద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లా ప్రవర్తించిన వారిపై పోలీసు చర్యలు తీసుకోబడతాయన్నారు. యువత రెచ్చగొట్టే పోస్టుల ద్వారా కేసులు నమోదు చేయబడతాయని, ఉద్యోగ అవకాశాలను కోల్పోయే అవకాశం ఉన్నందున, రెచ్చగొట్టే పోస్టులకు వాట్సప్ ద్వారా కానీ, స్టేటస్, ఫార్వార్డింగ్, లాంటివి చేయకూడదని తెలిపారు.

# సాయి ఈశ్వర్‌ది ముమ్మాటికి ప్రభుత్వహత్యే

ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాదేమోననే బెంగతో ప్రాణాలర్పించిన సాయి ఈశ్వర్ ది ఆత్మహత్య కాదని, ముమ్మాటికి అది ప్రభుత్వ హత్య నేనని బీజేపీ శాసనసభాపక్ష ఉప నేత పాయల్ శంకర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ పేరుతో చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలోని బీసీ లందరూ గమనించాలన్నారు. ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఊగిసలాడిన మాదిరిగానే బీసీల రిజర్వేషన్ ల విషయంలో సైతం రాష్ట్ర ప్రభుత్వం అదే తీరు అవలంభిస్తుందని మండిపడ్డారు.42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను ఆశల పల్లకిలో ఊరేగిస్తూ ప్రభుత్వం నాటకాలు



ఆడిందని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా, ఉన్న రిజర్వేషన్లు తగ్గించి పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం బీసీలను మోసం చేయడమేనన్నారు. ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

బీసీల మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతోందన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో బీసీలు పోరాటాలు, త్యాగాలలో ముందుండి ఎంతోమంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు రిజర్వేషన్ల కోసం బీసీలు ఆత్మ బలిదానాలు చేసుకోవాలా అని ఆయన ప్రశ్నించారు. సాయి ఈశ్వర్ కుటుంబానికి రూ. 5 కోట్ల నష్టపరిహారం ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలాన్ని ఇవ్వాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు దినేష్ మాటోలియా, లాలా మున్నా, ఘటిక క్రాంతి, రఘుపతి, భీమ్‌సేన్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలపరిచ్చిన అభ్యర్థులను గెలిపించండి

దండేపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
దండేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అనుచరులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ కోరారు. శనివారం దండేపల్లి మండలంలోని చెల్లగూడ. తానిమడుగు. కర్ణపేట. నర్సాపూర్ దండేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాగరాణి, త్రిమూర్తి. ముత్యాల శ్రీనివాస్, నవీన్, కిషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈశ్వర చారికి ఘన నివాళి



జన్నారం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఈశ్వర చారి ప్రాణ త్యాగం చేశారు. జన్నారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు నివాళులు అర్పించి సంతాపసూచకంగా బంద్ పాటించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, మండల అధ్యక్షులు వేయికండ్ల రవి చారి, ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేష్, నాయకులు బండోజు లక్ష్మీ నరసయ్య, మన్మధ చారి,తోగిటి శోభన్, కృష్ణకాంత్, సుమన్, వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



బజార్‌హత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ మండల నాయకులు సర్కిల్ నరేష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొనియాడారు. వినీల్, స్వామి, ఉద్ధవ్, విట్టల్, రాజు పాల్గొన్నారు.

## ఈశ్వర చారి కుటుంబాన్ని ఆదుకోవాలి

నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిప్పంటించుకుని ఆత్మ బలిదానం చేసుకున్న ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం బీసీ రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన ఈశ్వర చారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోనాయకులు నరేష్, శ్రావణ్, అనిల్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం

**బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ నాయక్**



ఖానాపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
అంబేద్కర్ ఆశయాలు సాధించాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఖానాపూర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, కోసం నిరంతరం పోరాడిన మహానుభావులని ఆయన చూపిన మార్గం పేదలు బడుగు బలహీన వర్గాలకు వెలుగునిచ్చింది అని వారి ఆశయాల సాధనకు అందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి రాజా గంగన్న, కొక్కుల ప్రదీప్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మేష సతీష్, ప్రవీణ్, అజయ్, మహిపాల్, తదితరులు ఉన్నారు.

## కేవీలో గ్రాండ్‌పేరెంట్స్ డే వేడుకలు

**ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని గుడిపేటలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో శనివారం గ్రాండ్‌పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తరాల మధ్య అనుబంధం పెంచడానికి, పరస్పర భావాల్ని పంచుకునేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు తాతలు, అమ్మమ్మలు, నానమ్మలు, అత్తమామలతో కలిసి వివిధ ఆటలు, గ్రూప్ యాక్టివిటీలు, సంగీత ప్రదర్శనలు, డాన్స్ కార్యక్రమాల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు. ఆటలు, మ్యూజికల్ ఈవెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలు తమ పెద్దలకు ప్రేమతో తయారు చేసిన కార్డులు, చిన్న బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంజేపీటీబీసీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ మండల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

నార్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోకండే చంద్రశేఖర్ కొనియాడారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, మేడిగూడ, తాడిహత్నూర్, బొప్పాపూర్, ములంగి, కొత్తపల్లి, గుండాల ఎస్సీగూడ, మారేగావ్, బుద్ధ గూడతో పాటు దళిత వాడాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సమాజంలో నిమ్నజాతి వర్గాలకు రాజ్య అధికారాన్ని చేరువచేసే దిశగా వైపు అంబేద్కర్ రచన చేసినట్లు వివరించారు. ఆ మహనీయుడు కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ సహకార సంఘం ఛైర్మన్ ఆడే సురేష్, డైరెక్టర్ దుర్గే కాంతారావ్, మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు.



## 22 గ్రామ పంచాయతీలు.. బరిలో 64 మంది అభ్యర్థులు



కాసిపేట, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో రెండో దశ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో భాగంగా శనివారం సాయంత్రంతో నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసింది. దాంతో అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను అధికారులు కేటాయించారు. మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీల సర్పంచ్, 22 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 190 వార్డుల్లో నామినేషన్లను అధికారులు స్వీకరించగా.. ఒక ధర్మారావుపేట సర్పంచ్ స్థానంతో పాటు 48 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. సర్పంచ్ స్థానాలకు 29 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. 21 మంది ఆయా వార్డులకు సంబంధించి అభ్యర్థులు తమ నామినేషన్లు వెనక్కి తీసుకున్నారు. మిగితా 21 సర్పంచ్ స్థానాల్లో 64 మంది, 133 వార్డుల్లో 349 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అనంతరం అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్.. 2 గంటలకు కౌంటింగ్ చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.



## 'పెద్ది'కి గట్టి పోటీ తప్పేలా లేదుగా..!

ఆర్ఆర్ఆర్ విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' మార్చి 27 2026లో విడుదలకు సిద్ధమవుతోంది. గేమ్ చేంజర్ నిరాశపరిచినా, ఈ స్పోర్ట్స్ డ్రామా చిత్రంపై నార్త్ ఇండియాలో మంచి బజ్ ఉంది. ఇదే సమయంలో మార్చి 26న రావాల్సిన 'ప్యారడైజ్' షూట్ పూర్తి కాకపోవడంతో వాయిదా పడే అవకాశం ఉంది.హిందీ మార్కెట్‌లో పెద్దికి ఢీ కొట్టే సినిమాలు లేకపోయినా, యశ్ 'టాక్సిక్', అజయ్ దేవగన్ 'ధమాల్ 4', రణవీర్ సింగ్ ధురంధర్ 2 చిత్రాలు మార్చి 19న విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఈ సినిమాల్లో ఏదైనా భారీ హిట్ అయితే, నార్త్‌లో పెద్ది ఓపెనింగ్స్‌పై ప్రభావం పడే అవకాశముంది. ముఖ్యంగా 'టాక్సిక్' క్రేజ్ ఉన్న క్రేజ్ గమనించదగ్గది. అయితే 'చికిరి చికిరి' సాంగ్ దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేయడంతో పెద్దిపై అంచనాలు మరింత పెరిగాయి. జాన్వీ కపూర్ జోడీగా నటించడం, ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందించడం కూడా హైప్‌ను పెంచుతున్నాయి. మరి హిందీలో ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో వేచి చూడాలి.

## 'ది రాజా సాబ్' OTT డీల్ ఫిక్స్..



: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్(Prabhas) నటిస్తున్న కొత్త సినిమా ద రాజా సాబ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మూవీ రొమాంటిక్ హారర్ కామెడీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన అప్‌డేట్లు అభిమానుల్లో మంచి ఆసక్తిని పెంచాయి.ఈ చిత్రం సంక్రాంతి బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేసింది. త్వరలోనే రెండో సింగిల్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.తాజా సమాచారం ఏమిటంటే... సినిమా రిలీజ్‌కు ఒక నెల ముందు ది రాజా సాబ్ ఓటీటీ ఒప్పందం పూర్తయిందట. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న వార్త ప్రకారం, ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జియో హాట్‌స్టార్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇంకా అధికారిక ప్రకటన మాత్రం రావాల్సి ఉంది. కానీ ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రభాస్ సరసన మలవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. అలాగే సంజయ్ దత్, బోమన్ ఇరానీ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. సంగీతం అందిస్తున్న తమన్ ఇప్పటికే విడుదలైన టీజర్ మ్యూజిక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.సినిమా చుట్టూ ఉన్న హైప్, ప్రభాస్ మార్కెట్, మారుతి కమర్షియల్ టచ్ ఇలా అన్ని కలిపి ఈ చిత్రాన్ని భారీగా నిలిపాయి. కథ, కామెడీ, హారర్ కలయిక ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని మూవీ టీమ్ నమ్మకం.ఓటీటీ హక్కుల వార్త బయటకు రావడంతో అభిమానులు కూడా సంబరపడుతున్నారు. పెద్ద సినిమాలు థియేటర్ల తరువాత ఏ ప్లాట్‌ఫారంపై వస్తాయి అనే ఆసక్తి ఎప్పుడూ ఉంటుంది కాబట్టి, ది రాజా సాబ్ డిజిటల్ రిలీజింగ్‌కి సంబంధించిన ఈ అప్‌డేట్ అందరి దృష్టిని ఆకర్షించింది. త్వరలో మూవీ టీమ్ అధికారికంగా స్ట్రీమింగ్ పార్ట్నర్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

## సంక్రాంతి బరిలో శర్వానంద్



కథానాయకుడు శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి' చిత్రంతో సంక్రాంతి బరిలో వినోదాలు పంచేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. ఈ చిత్రాన్ని ముగ్గుల పండక్కి థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. "వినోదం నిండిన కుటుంబ కథతో తెరకెక్కిన చిత్రమిది. ఈ సంక్రాంతికి అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే సినిమా అవుతుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. త్వరలో విడుదల తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: విశాల్ చంద్రశేఖర్, ఛాయాగ్రహణం : జ్ఞానశేఖర్ వీఎస్, యువరాజ్.

## అందరి చూపులు రష్మిక పైనే!



రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ రిలేషన్‌షిప్‌పై సినీ పరిశ్రమలో, సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతూనే ఉంది. వీరు నిశ్చితార్థం చేసుకున్నారనే వార్తలు వచ్చినా, వాటిని ఈ జంట అధికారికంగా ధ్రువీకరించలేదు. ఈ నేపథ్యంలో, రష్మిక తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు తెలివిగా స్పందించి, మళ్లీ వార్తల్లో నిలిచింది. సమంత పెళ్లి వ్యవహారం వార్తల్లో ఉన్న సమయంలోనే, రష్మిక, విజయ్ దేవరకొండల వివాహం గురించిన ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. నెటిజన్లు "రష్మిక, విజయ్ పెళ్లెప్పుడు?" అంటూ ప్రశ్నిస్తున్నారు. వీరిద్దరికీ ఎంగేజ్‌మెంట్ జరిగినా, లవర్స్ ఇంకా బైటకు చెప్పడం లేదు. ఇటీవల 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా సక్సెస్ మీట్‌లో, విజయ్ దేవరకొండ రష్మిక చేతిని ముద్దాడటం వారి బంధాన్ని మరింత బలంగా చూపించింది. వచ్చే ఫిబ్రవరిలో వీరిద్దరూ పెళ్లి చేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ప్రస్తావన రాగా, రష్మిక చాలా జాగ్రత్తగా, తెలివిగా మాట్లాడింది. "రూమర్స్‌ను ఖండించలేను... అలాగే ధ్రువీకరించలేను. పెళ్లి గురించి ఎప్పుడు, ఎక్కడ మాట్లాడాలో అప్పుడే మాట్లాడతాను. కచ్చితంగా మీ అందరితో పంచుకుంటాను." ఈ సమాధానం ద్వారా, ఆమె రూమర్స్‌ను కొట్టిపారేయకుండా పరోక్షంగా ధ్రువీకరించినట్లైందని నెటిజన్లు అంటున్నారు. రష్మిక తరహాలోనే, బాలీవుడ్ నటి జాన్వి కపూర్ కూడా తన ప్రేమ వ్యవహారం గురించి పెదవి విప్పడం లేదు. జాన్వి కపూర్, శిఖర్ పహారియా గత పదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ జంట తరచుగా ఆలయాలకు వెళ్తోంది. అయితే వారు లవర్స్‌లా కాకుండా.. దంపతుల్లా ప్రవర్తిస్తున్న తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.మొత్తంగా, విజయ్-రష్మిక, జాన్వి-శిఖర్.. ఈ రెండు జంటలు ప్రేమలో మునిగితేలుతున్నా, తమ పెళ్లి ఊసును మాత్రం ఇంకా అధికారికంగా బయటపెట్టకుండా అభిమానులను ఉత్కంఠలో ఉంచుతున్నాయి.

## తెలుగు నేర్చుకుంటా..



'గుమ్మడి నర్సయ్య' సినిమా కోసం తాను తెలుగు నేర్చుకుంటానని.. స్వయంగా డబ్బింగ్ చెబుతానని శివరాజ్ కుమార్ అన్నారు. విప్లవ పార్టీ నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితంపై సినిమా రానున్న విషయం తెలిసిందే. 'గుమ్మడి నర్సయ్య' పేరుతో రానున్న ఈ మూవీలో కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ నటిస్తున్నారు. నేడు ఈ చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్వంచలో జరిగింది"ఈ సినిమా చేస్తున్నందుకు చాలా సంతోషంగా, అలాగే గర్వంగా అనిపిస్తోంది. ఎందుకంటే మంచి మనిషి జీవిత చరిత్రలో నటిస్తున్నాను. 'మన కోసం కాదు.. ఇతరుల కోసం బతకాలని' మా నాన్న ఎప్పుడూ చెప్పేవారు. నాకు కూడా అలా ఉండడమే ఇష్టం. శుక్రవారం గుమ్మడి నర్సయ్య ఇంటికి వెళ్లి వాళ్ల కుటుంబసభ్యులను కలిశాను. నా సొంత మనుషులను కలిసినట్లు అనిపించింది. ఆయన బయోపిక్ చేస్తున్నాను కాబట్టి ఈ మాట చెప్పడం లేదు. ఇది నేను మనస్ఫూర్తిగా చెబుతున్న మాట. నర్సయ్యను చూస్తుంటే మా నాన్నను చూసినట్లు అనిపిస్తుంది. నేను తెలుగులో మాట్లాడడం లేదని ఏమీ అనుకోకండి. తెలుగు నేర్చుకుంటాను. ఈ సినిమాకు నేనే స్వయంగా డబ్బింగ్ చెబుతాను. ఈ చిత్రం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుంది. ముఖ్యంగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువత దీన్ని కచ్చితంగా వీక్షించాలి" అని శివరాజ్ కుమార్ అన్నారు.

# పల్లెల్లో హోరాహోరీ ప్రచారం



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ గ్రామాల్లో ముమ్మరంగా 'పంచాయతీ' ప్రచారం ■ ఓట్ల వేటలో అభ్యర్థులు ■ రెండు, మూడో విడతకు ముగిసిన నామినేషన్ల ఘట్టం
■ మొదటి విడత ఎన్నికలు జరగనున్న పంచాయతీల్లో ఊపందుకున్న ప్రచారం ■ జోరు పెంచిన సర్పంచ్ అభ్యర్థులు
■ మందీ మార్బలంతో గ్రామాల్లో ప్రచారం ■ ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మిలాఖత్ ■ బిజీబిజీగా గడుపుతున్న కుటుంబ సభ్యులు
■ వలస ఓటర్లపై అభ్యర్థుల స్పెషల్ ఫోకస్ ■ ఖర్చుకు ఏమాత్రం వెనుకాడని వైనం ■ మందు, విందులతో పల్లెల్లో మకాం
■ అభ్యర్థులకు సండే ఎఫెక్ట్ ■ మధ్యాహ్నం మాంసాహారం.. రాత్రికి మందు ■ ఓటర్లను ప్రసన్నం కోసం పాట్లు
■ మొదటి విడత ఎన్నికల గ్రామాల ఓటర్లకు ఫుల్ దావత్ ■ పోటీ గట్టిగా ఉన్నచోట తెగనున్న పొట్టేళ్లు

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో పల్లెల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. పోటాపోటీగా అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తమకే ఓటు వేయాలంటూ వేడుకుంటున్నారు. తాను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అనేక వాగ్దానాలు గుప్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సాధ్యం కాని హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్శించేందుకు యత్నిస్తున్నారు.

వ్యవసాయ పనుల సీజన్ కావడంతో పొద్దంతా రైతులు, మహిళలు ఇళ్లల్లో ఉండడం లేదు. వరి నాట్లు వేసేందుకు, పత్తి ఏరేందుకు వెళుతున్నారు. దీంతో అభ్యర్థులు తెల్లవారు జాము ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. మొదటి విడత ఎన్నికలు జరుగనున్నందున ఆ అభ్యర్థులకు నేడు ఆదివారం సందర్భంగా ఖర్చు గట్టిగానే ఉండనుంది. ఇప్పటిదాకా పప్పన్నంతో నెట్టుకువచ్చిన అభ్యర్థులకు.. ఆదివారం చాలా చోట్ల మాంసాహారం పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం చికెన్ రైస్, చికెన్ బిర్యానీ లేదంటే పోటీ గట్టిగా ఉన్నచోట పొట్టేళ్లు తెగనున్నాయి. రాత్రికి మందు దావత్‌లు ఇచ్చేందుకు అభ్యర్థులు రెడీ అవుతున్నారు. ఆదివారం రోజంతా దావత్‌లుసాగనున్నాయి. యువతకు కాటన్లకొద్దీ బీర్లు తీసుకెళ్తున్నారు. రోజూ చీప్ లిక్కర్ తాగేవాళ్లు కూడా బ్రాండ్ మారుస్తున్నారు. బీర్ తాగని వాళ్లు కూడా అవి కావాలంటున్నారు.

పంచాయతీ ఎన్నికల మొదటి, రెండు విడతలకు సంబంధించి ఉపసంహరణ పూర్తయి, గుర్తులు కేటాయించడంతో ఆయా గ్రామాల్లో ప్రచారం జోరందుకుంది. అభ్యర్థులు ఇంటింటి ప్రచారం చేస్తూ, మద్దతు కూడగడు తున్నారు. ఈ నెల 11న గురువారం మొదటి విడత ఎన్నికలు జరుగనున్నందున ఆ అభ్యర్థులకు నేడు ఆదివారం సందర్భంగా ఖర్చు గట్టిగానే ఉండనుంది. ఇప్పటిదాకా పప్పన్నంతో నెట్టుకువచ్చిన అభ్యర్థులకు.. ఆదివారం చాలా చోట్ల మాంసాహారం పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం చికెన్ రైస్, చికెన్ బిర్యానీ లేదంటే పోటీ గట్టిగా ఉన్నచోట పొట్టేళ్లు తెగనున్నాయి. రాత్రికి మందు దావత్‌లు ఇచ్చేందుకు అభ్యర్థులు రెడీ అవుతున్నారు. ఆదివారం రోజంతా దావత్‌లు సాగనున్నాయి. యువతకు కాటన్లకొద్దీ బీర్లు తీసుకెళ్తున్నారు. రోజూ చీప్ లిక్కర్ తాగేవాళ్లు కూడా బ్రాండ్ మారుస్తున్నారు. బీర్ తాగని వాళ్లు కూడా అవి కావాలంటున్నారు.

**ఉదయం 6 గంటల నుంచే...**

అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచే ఇంటింటి ప్రచారం మొదలవుతోంది. టీ తాగి ప్రచారానికి వెళ్తున్నారు. 9 గంటల వరకు తిరిగిన తరువాత బయట నుంచి తెప్పించిన టిఫిన్ లేదంటే పోటీ చేసే అభ్యర్థుల ఇళ్లవద్ద ఉప్మా లేదా ఉగ్రాని వంటి టిఫిన్లు వెంట తిరిగిన వాళ్లకు పెడుతున్నారు. తరువాత మళ్లీ ప్రచారం చేశాక, మధ్యాహ్నం భోజనం చేయిస్తున్నారు. 3 గంటలకు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతున్నారు. సాయంత్రం 6 గంటలకు మళ్లీ ప్రచారం ప్రారంభిస్తున్నారు. 9 గంటల వరకు ప్రచారం చేశాక, ఇంటికి వెళ్ళేవారికి ఒక క్వార్టర్ ఇచ్చి పంపుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం కన్నా సాయంత్రం ప్రచారానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వెంట తిరిగే మహిళకు రోజూ రూ.300 నుంచి రూ.400 చొప్పున కూలీ మాట్లాడుకుంటున్నారు.

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో...**

జిల్లాలోని గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం నెలకొంది. మొదటి విడత ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీల్లో ప్రచారం జోరందుకుంది. నామినేషన్ ఉపసంహకరణ ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేశారు. జిల్లాలో మూడు దఫాలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలోని 335 పంచాయతీలు, 2,874 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడత నామినేషన్ల విత్‌డ్రా ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రెండు, మూడో విడత నామినేషన్ల స్వీకరణ గట్టం ముగియగా నామినేషన్ల ఉపసంహరణ, బరిలో నిలిచే అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు. మొదటి విడతలో ఆసిపాబాద్ డివిజన్‌లోని వాంకిడి, కెరమెరి, జైనూరు, సిర్పూర్(యూ), లింగాపూర్ మండలాల్లో నిర్వహిస్తుండగా ఆయా మండలాల్లోని పంచాయతీల్లో ప్రచారం ఊపందుకుంది. రెండో విడతలో కాగజ్‌నగర్ డివిజన్‌లోని బెజ్జూర్, చింతలమానేపల్లి, దహెగాం, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్-టి మండలాల్లో మూడో విడతలో కాగజ్‌నగర్ డివిజన్‌లోని కాగజ్‌నగర్ , ఆసిఫాబాద్ డివిజన్‌లోని ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి మండలాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మండలాల్లో నామినేషన్ల ఘట్టం ముగిసింది. దీంతో పల్లెల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది.

**మొదటి విడతలో 576 వార్డుస్థానాలు ఏకగ్రీవం..**

జిల్లాలో మొదటి విడతలో భాగంగా జైనూరు, సిర్పూర్(యూ), లింగాపూర్, కెరమెరి, వాంకిడి మండలాల్లోని 114 గ్రామ పంచాయతీలకు, 944 వార్డు స్థానాలకు ఈ నెల 11న ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఏడు పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 576 వార్డుస్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో లింగాపూర్ మండలంలోని కంచన్‌పల్లి, మామిడిపల్లి పంచాయతీలు, వాంకిడి మండలంలోని దాబా, లెండిగూడ, నవేగూడ పంచాయతీలు, కెరమెరి మండలంలో ధనోర, బాబేఝరి గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 107 గ్రామపంచాయతీల్లో 396 మంది సర్పంచ్ అభ్యర్థులు, 368 వార్డుల్లో 855 మంది పోటీల్లో ఉన్నారు.

**రెండు సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు నిల్..**

జిల్లాలో రెండో, మూడో విడతలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. రెండో విడత ఎన్నికల్లో కాగజ్‌నగర్ డివిజన్‌లోని బెజ్జూర్, చింతలమానేపల్లి, దహెగాం, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్-టి మండలాలలో 113 పంచాయతీలకు 737 నామియేషన్లు, 992 వార్డు స్థానాలకు 2,428 నామినేషన్లు దాఖలయ్యాయి. మూడోవిడతలో కాగజ్‌నగర్ డివిజన్‌లోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్‌లోని ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి మండలాల్లో 108 పంచాయతీలకు 591 నామినేషన్లు, 938 వార్డు స్థానాలకు 2,246 నామినేషన్లు ధాఖలయ్యాయి. ఇందులో రెండు సర్పంచ్ స్థానాలకు ఆరు వార్డు స్థానాలకు రిజర్వేషన్ కేటాయించిన ప్రకారం అభ్యర్థులు లేకపోవడంతో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

**మంచిర్యాల జిల్లాలో...**

పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సర్పంచ్ అభ్యర్థులు పూర్తిగా ప్రజా క్షేత్రంలోనే గడుపుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు తమ మద్దతుదారుల తరుపున ప్రచారాలను ముమ్మరం చేశాయి. జిల్లా వ్యాప్తంగా అభ్యర్థులు నిత్యం ప్రజల మ ధ్యనే గడుపుతూ వారి మద్దతు కోసం ప్రయత్నిస్తున్నా రు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తమను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ఓటర్లకు వివరిస్తున్నారు. మైకులతో ప్రచారం నిర్వహించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లను చేసుకుంటున్నారు. గ్రా మాల్లో జట్ల వారీగా నాయకులు, కార్యకర్తలు ఒక్కో ప్రాంతాన్ని ఎంచుకుంటూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

**పోటా పోటీగా...**

ఎన్నికల ప్రచారంలో వివిధ పార్టీల మద్దతున్న అ భ్యర్థులు పోటీ పడుతున్నారు. ఒకరికి మించి మరొకరు వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆక ట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. విమర్శలు, ప్రతి వి మర్శలతో 16 గంటల పాటు ప్రజల మధ్య గడుపుతు న్నారు. ఉదయం 6 గంటలకే ప్రజల్లోకి వెళుతున్న నా యకులు రాత్రి పదింటికి గాని ఇళ్లు చేరడం లేదు. పం చాయతీ ఎన్నికలు ఈ నెల 11,14,17 తేదీల్లో మూడు విడుతలుగా ఉన్నాయి. మొదటి విడుత ప్రచారానికి మ రో మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థులు ప్రచార హెూరు పెంచారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ కష్టపడుతూనే ఉన్నారు. అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు ప్రజల తోనే కానిస్తున్నారు. ప్రధాన పార్టీల మద్దతున్న అభ్యర్థు ల నడుమ విపరీతమైన పోటీ ఉన్న కారణంగా గెలుపే లక్ష్యంగా ఎవరికి వారే ముమ్మర పోరాటం చేస్తున్నారు.

**సకుటుంబ సమేతంగా....**

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు వారి కుటుంభాల సమేతంగా పాల్గొంటూ బిజీబిజీగా గడుపు తున్నారు. ఇంటిల్లిపాది తలో దారిలో ఇంటింటికీ వెళు తూ ఓటర్లతో మిలాఖత్ అవుతున్నారు. జిల్లాలోని మం చిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల పరిధిలో ప్రధాన పార్టీల నేతల కుటుంబ సభ్యులను ఇతర ప్రాం తాల్లో ఉన్నవారిని ప్రత్యేకంగా రప్పించుకొని మరీ ప్రచా రంలో పాల్గొంటున్నారు. మంచిర్యాలలో నియోజక వర్గం లోని మొదటి విడుత ఎన్నికలు జరుగుతున్న హాజీ పూర్, లక్షెట్టిపేట, దండేపల్లిలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ గ్రామాల్లో పర్యటిస్తూ కాం గ్రెస్ మద్దతిస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అలాగే చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాల్లోనూ అక్కడి ఎమ్మెల్యేలు గడ్డం వివేకానంద (మంత్రి), గడ్డం వినోద్‌ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ఆ పార్టీ శ్రేణులు ప్రచారం కోసం గ్రామాలబాట పడుతున్నారు. అలాగే మూడు నియో జక వర్గాల పరిధిలో బీఆర్ఎస్, బీజేపీలు మద్దతిస్తున్న అభ్యర్థుల తరుపున ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. మరోవైపు మొదటి రెండు విడతల్లో ఏ కగ్రీవం అయిన పంచాయతీ ల్లోనూ అభ్యర్థుల సామ ర్థ్యానికే పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. గ్రామాల్లోనూ విద్యావంతులైన యువత అధికంగా ఉండటంతో తమ గ్రామాలను అభివృద్ధి పయనంలో నడిపించేందుకు సరియైన అభ్యర్థినే సర్పంచ్‌గా ఎన్నుకోవాలనే నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలి





- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ పట్టణంలో శనివారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు అలీబీన్ అహ్మద్, సరస్వతీ, అహ్మద్, భీమేష్, శ్రీను, వెంకన్న, నిసార్, నారాయణ, జీవన్, వామన్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ రూప్‌నార్ రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రణయ్, మారుతి, నారాయణ, పురుషోత్తం, బాలేష్, లహుకుమార్, ప్రశాంత్, సాయికృష్ణ, రవికాంత్, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు. తిర్యాణి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నేతకాని సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో నాయకుల రాజయ్య, రమేష్, భూమయ్య, పవన్, తిరుపతి, రాజు, బాపు, అశోక్‌గౌడ్, శోహన్, మోహన్, ధర్మం, అమర్ తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండలంలోని ఖమన, కనర్‌గాం, వాంకిడి, బెండార, ఇంధాని, ఖిరిడి, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఉప్రె జయరామ్, బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు మహెూల్‌కార్ అశోక్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం దుర్గాజీ, దుర్గం శ్యాంరావు, ఉప్రె విజయ్, హంసరాజ్, రాజేశ్వర్, సందీప్, రోషన్, విలాస్, టేమాజీ, మారుతి, దుర్గం దినకర్, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ, దీపక్ ముడె, పెంటు, రమాబాయి పాల్గొన్నారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమలో మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంబ్లె బావ్‌రావు, కాంగ్రుస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్, నాయకులు పెందోర్ రాము, ఆత్రం దిన్‌కర్‌షా, కుమ్ర దేవిదాస్, లచ్చు పాల్గొన్నారు.

**తాండూరులో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...**

**తాండూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ భీంరావు రాంజీ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండలంలో అంబేద్కర్ సంఘం, నేతకాని సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రం ఐబీలో అంబేద్కర్ చిత్రపటానికి, కాసిపేటలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని పలు గ్రామాలలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు పోశం, వినేష్, శివ, మహేందర్, వివిధ పార్టీల నాయకులు, తదితరులున్నారు.



### ప్రజల సంక్షేమానికి పనిచేసే
## నాయకుడిని గెలిపించాలి

**నార్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పనిచేసే నాయకుడికే ఓటు వేసి గెలిపించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు రాయల్ ఖాన్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నేటితరం యువత తమ అమూల్యమైన ఓటును వజ్రాయుధంలా వినియోగిస్తూ పని చేసే నాయకుడికి వేసి గెలిపించాలని కోరారు. ప్రజా నాయకుడిని ఎన్నుకోవడంలో యువత పాత్ర కీలకమన్నారు. మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు లొంగవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడే చేతన్, షేక్ మసూద్, రాథోడ్ కార్తీక్, షేక్ మజార్, చంటి, సయ్యద్ కరీం, బానొత్ ధోని, రాథోడ్ అర్జున్, సిరాజ్ ఖురేషి, సయ్యద్ రిహాన్ తదితరులున్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

**బోథ్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**



బోథ్, సోనాల, బజార్‌హత్నూర్ మండలాల ప్రజలకు ఆర్టీసీ శుభవార్త అందించింది. ఈ నెల 7వ తేదీ నుంచి కొత్త సూపర్ లగ్జరీ సర్వీస్‌ను ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి వెల్లడించారు. ఈ బస్సు ప్రతిరోజు రాత్రి 9 గంటలకు హైదరాబాద్ నుంచి, రాత్రి 10 గంటలకు జేబీఎస్ నుంచి బయలుదేరి నేరడిగొండ, బోథ్, సోనాల, బజార్‌హత్నూర్, ఇచ్చోడ మీదుగా ఆదిలాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

### టీఎస్ యుటిఎఫ్
## మండల కార్యవర్గం ఎన్నిక

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**



టీఎస్ యుటిఎఫ్ మహా సభల్లో భాగంగా నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ ఎల్లపుడు ముందుం టుందన్నారు. ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహించాలని కోరారు. నూతన మండల అధ్యక్షులు భగత్ బాపురావ్‌ను ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎస్.రాజేందర్, రవీందర్‌ను కోశాధికారి విజయ్ కుమార్, కార్యదర్శులు గంగాధర్, భారత్‌కుమార్, జీవన్, అనిల్ కుమార్, అమోల్, మహేష్, కన్వీనర్, అష్రఫ్‌లను మహిళా కన్వీనర్ పరమేశ్వరిలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

## పెరిగిన చలి.. ఎల్లో అలర్ట్

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి పులి పంజా విసురుతోంది. రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. వచ్చే మూడు రోజులు రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే 2-3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే ఛాన్స్‌ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జిల్లాల్లో శీతలగాలులు వీస్తాయని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

### మంచిర్యాల ఏసీపీ ప్రకాష్




**దండేపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల నేప థ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరుపుకోవాలని మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ అన్నారు. శనివారం దండేపల్లి మండలం వెల్గనూర్‌లో పోలీసు కవాతు నిర్వహించారు. ఏసీపీ ప్రకాష్ మాట్లాడుతూ ఓటు హ క్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, మంచిర్యాల మహిళ పోలీసుస్టేషన్ సీఐ నరేష్, దండేపల్లి, లక్షెటిపేట, జన్నారం ఎస్సైలు తహసీ నోద్దీన్, గోపతి సురేష్, గొల్లపెల్లి అనూష పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఏసీ పీ సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. అల్లర్లు సృష్టించేందుకు ఎదరన్నా ప్రయత్నిస్తే వారిని అదుపులోకి తీసుకోవాలని అన్నారు. అనవసరంగా యువత గొడవల్లో ఇరుక్కుని కేసుల పాలు కావద్దని ఆయన సూచించారు.



# ఆలయానికి రూ 3.11 లక్షల విరాళం

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో విగ్రహాల పునః ప్రతిష్టాపన కార్యక్రమానికి మహానిధి సేకరణలో భాగంగా నిర్మల్ పట్టణ వెండి బంగారు వర్తక సంఘం నుండి 3,11,000/- రూపాయలు సంఘం సభ్యులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం బంగారం వెండి వర్తక సభ్యులను శాలువాతో సన్మానించారు. ఇదిలా ఉండగా మనుబ్రహ్మ సంఘం అధ్యక్షులు జగదీష్ గణపతి విగ్రహం కోసం రూ.36 వేలు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ విశ్వ బ్రాహ్మణ



సంఘం సభ్యులు కమ్మరి కర్ర సంఘం వెండి బంగారం వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



### ఎన్నికల ప్రశాంతత కోసం
## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తాళ్ళగురిజాల పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడారు. స్వేచ్ఛయుత వాతావరణలో ప్రంశాంతంగా జరగాలన్నారు. ఎన్నికల్లో శాంతి భద్రత కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రవెల్లి, చాకెపల్లి, బుధకూర్ద్ గ్రామాలలో ఏసీసీ ఏ రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ప్లాగ్ మార్చ్ లో అధికారులు, సిబ్బందితో కలిసి ముఖ్యమైన రహదారులు, గ్రామాలలోని వాడలలో పోలీసు బృందాలు కవాతు ప్రజలకు బరోస నింపింది. పోలీస్ లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే నమ్మకం, చట్టం, శాంతి భద్రతపై భరోసా కల్పించాయి. ఈ ఎన్నికలలో ఎలాంటి అక్రమాలు, డబ్బు పంపిణీలు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ప్లాగ్ మార్చ్, పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు స్వేచ్ఛ గా ఓటు వేయడానికి అన్ని రకాల పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్, సీఐ శ్రీనివాస్ రావు, నెన్నెల్, తాళ్ళగురిజాల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**గుడిహత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తోంతండా గ్రామానికి చెందిన జాదవ్ అరవింద్ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాలు.. అరవింద్ కుటుంబ సభ్యులు ఎప్పటిలాగే ఇంటికి తాళం వేసి ఉదయం చేను పనులకు వెళ్లారు. గంట తర్వాత ఇంటి నుంచి పొగలు వచ్చాయి. కాలనీవాసులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మంటలార్పే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలార్పి వేశారు. అప్పటికే ఇంట్లో నిల్వ ఉన్న సుమారు 20 క్వింటాళ్ల పత్తి, 20 క్వింటాళ్ల సోయా పంటతోపాటు ఇంటి సామగ్రి, బట్టలు, కొంత నగదు కాలిపోయింది. చేతికందిన పంటను అమ్ముకునే సమయంలో కాలి బూడిదవడంతో కుటుంబ సభ్యులు కన్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాతీయ రహదారిపై కంటైనర్ దగ్ధం



**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో శనివారం రాత్రి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుండి హైదరాబాద్ వెళ్తున్న కంటైనర్ లారీలో అగ్నిప్రమాదం సంభవించింది. పిప్పల్‌వాడ టోల్ ప్లాజా సమీపంలో లారీ క్యాబిన్‌లో మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. మంటలు ఎగిసిపడటంతో లారీ పూర్తిగా దగ్ధమైంది. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లంబాడీతండా(డి) గ్రామ శివారులోని గుడుంబా స్థావరాలపై శనివారం దేవాపూర్ ఎస్ఐ గంగారం ఆధ్వర్యంలో దాడులు చేశారు. గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారని సమాచారం మేరకు 1500 వందల లీటర్ల బెల్లం పానకంతో పాటు సామగ్రి ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్థులతో ఎస్ఐ గంగారం మాట్లాడారు. గ్రామంలో గుడుంబా తయారు చేసిన, విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.



# ముదురుతున్న రాజకీయ వివాదాలు






- నేతల మధ్య రాజకీయ విమర్శలు
- జోగురామన్న వర్సెస్ పాయల్ శంకర్
- ఒకరిపై ఒకరు పరస్పర వ్యక్తిగత దూషణలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కారణంగా వింత రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం రాజకీయ వేడిని పుట్టిస్తోంది. అధికార పక్ష నేతలు.. విపక్ష నేతల మధ్య మాటల యుద్ధానికి బదులు.. విపక్ష నేతలైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న.. బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు ఒకరినొకరు మీడియా సమావేశాలు పెట్టీ మరి తిట్టుకోవడం ఆదిలాబాద్‌లో రాజకీయ రచ్చకు తెరలేపింది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఆ ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ప్రస్తుతం వీరి మధ్య జరిగిన మాటల యుద్ధానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. రాజకీయంగా దూషించడమే కాకుండా.. వీరు వ్యక్తిగతంగా దూషించుకునే వరకు వెళ్ళడం.. ప్రస్తుతం ఆదిలాబాద్‌లో హాట్ టాపిక్ గా మారింది.

**తగ్గేదే లే అంటున్న ఆ నేతలు..**
ఆదిలాబాద్ లో సీఎం రేవంత్ పర్యటన బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. బీజేపీ కాంగ్రెస్ ఒకటే అని మాజీ మంత్రి జోగురామన్న విమర్శిస్తే.. నీ అక్రమాల బండారం బయట పెడతానంటూ జోగు రామన్నకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించడం చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఒకరికోకరు గొప్పలు చెప్పుకుంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని.. పాయల్ శంకర్ సీఎం రేవంత్ రెడ్డికి భజన చేయడం తప్పా అభివృద్ధి పట్ల శ్రద్ధ లేదని.. సీఎం సభతోనే..వీళ్లిద్దరూ ఒకటేనని ప్రజలందరికీ అర్థమైందని జోగు రామన్న తీవ్ర స్థాయిలో ఆరోపించారు. దీనిపై తక్షణమే పాయల్ శంకర్ కౌంటర్ ఇస్తూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జోగు రామన్న ఆదిలాబాద్ లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని.. నీ బండారం అంతా బయట పెడతా అన్నారు. అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని ఎన్నిసార్లు అయినా కలుస్తానని ఎమ్మెల్యే అన్నారు. దీంతో మళ్ళీ జోగురామన్న కౌంటర్ ఇస్తూ.. వ్యక్తి గత దూషణలకు పాల్పడితే సహించేది లేదని.. తానే పాయల్ శంకర్ కు రాజకీయ బిక్ష వేశానని చెప్పుకొచ్చారు. దీనికి పాయల్ శంకర్ స్పందిస్తూ.. ప్రజలకంతా తెలుసని.. జోగు రామన్న గురించి ఎక్కువ మాట్లాడి సమయం వృధా చేయనని స్పష్టం చేశారు. ఇంకా వీరిద్దరి మధ్య రాజకీయ వేడి ఎక్కడి వరకు చేరుతుందని పార్టీ శ్రేణులు అయోమయంలో ఉన్నారు.

**వ్యక్తిగతంగా దూషించుకున్న వైనం..**
బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాజీ మంత్రి జోగు రామన్న రాజకీయంగా మాటల యుద్ధానికి తెర లేపడమే కాకుండా.. వ్యక్తిగతంగా దూషించుకోవడం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నువ్వు బ్రోకర్ వా అంటూ మాజీ మంత్రి జోగు రామన్న విమర్శలు చేయగా.. నీ అక్రమ సంబంధాలు రాసలీలలు సీడిలు ఉన్నాయని అవి పార్సెల్ చేస్తానంటూ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇరు పార్టీలకు చెందిన శ్రేణులు.. వీరికి సంబంధించిన పాత వీడియోలను ప్రస్తుతం మాటల యుద్ధానికి తెరలేపిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వైరల్ చేస్తున్నారు. దీంతో ఆదిలాబాద్‌లో ఈ రాజకీయ రచ్చ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

## శాంతిభద్రతల్లో హోంగార్డుల పాత్ర కీలకం



- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- చెన్నూర్ పోలీస్ స్టేషన్ హోంగార్డుకు ప్రశంస
- ఘనంగా హోంగార్డుల దినోత్సవం

**చెన్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర కీలకమని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం హోంగార్డుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం కమిషనరేట్ ఆవరణలో హోంగార్డుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ట్రాఫిక్, క్రైం నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ అత్యవసర పరిస్థితుల్లో హోంగార్డులు చూపే అంకిత భావం ప్రశంసనీయమని అన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన హోం గార్డులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. చెన్నూర్ పోలీసు స్టేషన్ హోంగార్డు అబ్దుల్ ఖదీర్ సీసీ కెమెరాల ద్వారా దొంగతనాలు ఛేదించడంలో కృషి చేసి నందుకు సీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అనంతరం కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ అధికారులతో కలిసి సీపీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సిద్ధార్థ రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన ఇగ్నైట్ సైన్స్ ఫెయిర్ లో రైతులకు, రైతు కూలీలకు ఉపయోగపడే విధంగా వెయిట్ లిఫ్టర్ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. దీనికి గాను విద్యార్థికి రూ. 7 వేల నగదుతో పాటు షీల్డ్, ప్రశంసా పత్రం మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ అందజేశారు. దీనికి పాఠశాల ఉపాధ్యాయురాలు నిఖత్ ఫరీహీన్ గైడ్ టీచరుగా వ్యవహరించారు. అలాగే తనతో పాటు పాల్గొన్న సాయి కీర్తన్ కి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్రంలోని 194 ఆదర్శ



పాఠశాలలకు చెందిన 388 ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత. పాఠశాల సిబ్బంది అభినందించారు.



## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

### మంచిర్యాల ఏసీపీ ప్రకాష్

**లక్షెట్టిపేట, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహణకు ముఖ్యఅతిథులుగా మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పోలీస్ అధికారులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఈ ఫ్లాగ్ మార్చ్ తో ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, శాంతి భద్రతలు కాపాడడం ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడమే లక్ష్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి, ఎన్నికల నియమాలను పాటించి, మీ గ్రామాల్లో చట్ట వ్యతిరేకమైన, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించడం, బెదిరింపులకు పాల్పడటం, గొడవలకు పాల్పడడం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపతంగా ఎన్నికలు నిర్వహించడానికి కట్టుబడి ఉండాలన్నారు.



## మార్లవాయిలో కాంగ్రెస్ బలపరిచిన 8మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం

**జైనూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎనిమిది మంది వార్డు సభ్యుల అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జైనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారి కె. స్వామి విజేతలకు నియామక పత్రాలు అందజేశారు. 1.వార్డు సభ్యులు సోయం రాజు, 2వ వార్డు సభ్యులు తొడసం సర్జ బాయి, 3వ వార్డు సభ్యులు కోడప పుల్లబాయి, 4వ వార్డు సభ్యులు గేడం పర్వతి బాయి, 5వ వార్డు సభ్యులు ఆత్రం రాజేశ్వర్,6వ వార్డు సభ్యులు కనక భరత్, 7వ వార్డు సభ్యులు తుంరం సీత బాయి, 8వ వార్డు సభ్యులు జూగ్నక దర్యవంతి లకు మాజీ గ్రామ పంచాయతీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి కనక ప్రతిభ-వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మర్లవాయి గ్రామ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయడానికి ఈ ఏకగ్రీవం దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో జైనూర్ పంచాయతీ ఈఈ ఆనంద్ రావు, కార్యదర్శి భరత్, నాయకులు మండాడి లింగు, గణపతి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థి వరిపంట దగ్ధం

**బెజ్జూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం మర్థిడి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి దరావత్ మహేశ్‌కు చెందిన రెండెకరాల వరి పంట కుప్ప దగ్ధమైంది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బలపర్చిన మహేశ్ బరిలో ఉండడంతో దుండగులు కక్ష సాధింపుగా శనివారం వరి ధాన్యం కుప్పను దుండగులు తగలబెట్టారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బెజ్జూర్ పోలీసులతో మాట్లాడి నిందితులపై, వారి వెనుక ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తాము బలపరుస్తున్న అభ్యర్థుల జోలికివస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**లక్ష్మణచాంద, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**



ఆర్థిక సమస్యలతో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వేముల నాగరాజు (36), అనూష దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ట్రాక్టర్ బ్లేడ్ బండి నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గతకొన్నిరోజులుగా అది సరిగ్గా నడవకపోవడంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో ఆర్థిక సమస్యతో నాగరాజు బాధపడుతున్నాడు. శుక్రవారం ఉదయం పనికి వెళ్తానని గ్రామ శివారులో మల్లాపూర్ వెళ్లేదారిలో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే నిర్మల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ మండల నాయకులు సర్కిల్ నరేష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొనియాడారు. నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వినీల్, స్వామి, ఉద్ధవ్, విట్టల్, రాజు, కైలాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పులి సంచరిస్తోంది.. జాగ్రత్త..!

**దస్తూరాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని అడవి ప్రక్కన ఉన్న పలు గ్రామాల ప్రజలతో అటవీ ప్రాంతానికి పులి వస్తుంది అని జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. ఎవరు కూడా అటవీ ప్రాంతానికి వెళ్ళవద్దు అని ఆ గ్రామ ప్రజలతో అటవీ శాఖ అధికారులు సూచించారు. ఇంధన్ పెల్లి అటవీ ప్రాతం నుంచి దస్తూరాబాద్ అటవీ ప్రాంతానికి ఎప్పుడైనా పులి రావచ్చని అన్నారు. ఎవరు కూడా రెండు, మూడు రోజుల వరకు అడవికి వెళ్లవద్దని పేర్కొన్నారు. పంట చేలకు విద్యుత్ తీగలు అమార్చకూడదని అధికారులు సూచించారు. ముఖ్యంగా గొర్రెల కాపరులు, పశువుల కాపరులు అటవీ ప్రాంతానికి వెళ్ళకూడదని అటవీ అధికారులు తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర కీలకం



**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజాభద్రతలతో హెూంగార్డుల పాత్ర కీలకమని, వారి త్యాగాలు, బలిదా నాలు మరువలేనివని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. శనివారం హెూంగార్డ్ రైజింగ్ డే సందర్భంగా కమిషరేట్ పరేడ్ గ్రౌండ్ గౌరవ వందనం స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ హెూంగార్డుల సేవలు ప్రశంసనీయమని, శాంతి భద్రతలు, ట్రాఫిక్, కమ్యూనిటీ పోలీస్, క్రైమ్ నివారణ, విపత్తుల నివారణ వంటి విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. హెూంగార్డులు బాధ్యతగా నిర్వహిస్తూ క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి ప్రదర్శిస్తూ పోలీస్‌శాఖకే గర్వకారణంగా నిలుస్తున్నారన్నారు. విధి నిర్వహణలో ప్రతిభకనబరిచిన హెూంగార్డులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ కమాండర్‌గా హెూంగార్డ్ ఆర్ఐ పెద్దన్న వ్యవహరించారు. డీసీపీ శ్రీనివాస్, ఎస్‌బీ ఏసీపీ నాగేంద్రగౌడ్, ఏఆర్ ఏసీ పీ ప్రతాప్, ఎస్‌బీఐ భీమేష్, ఆర్ఐలు పాల్గొన్నారు.

# ముగ్గురు అదృశ్యం

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మావల పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కాలనీలకు చెందిన ముగ్గురు అదృశ్యమైనట్లు సీఐ కర్రె స్వామి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పిట్టలా వాడకాలనీకి చెందిన ఇమ్రానా జబీన్ (38) గతనెల 29న ఇంటి నుంచి వెళ్లింది. ఆమె కోసం వెతకగా ఆచూకీ దొరకకపోవడంతో శనివారం ఆమె సోదరుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే కేఆర్కే కాలనీకి చెందిన గజానన్ అర్లి (టి) గ్రామానికి చెందిన స్వప్నతో 9 ఏళ్ల క్రితం వివాహమైంది. కేఆర్కే కాలనీలో నివాసముంటున్నారు. స్వప్న క్యాటరింగ్ పనులకు వెళ్తున్నానని చెప్పి ఈనెల 1న ఇంటి నుంచి వెళ్లింది. ఆమె ఆ చూకీ కోసం చుట్టూపక్కల వెతికిన ఆచూకీ దొరకలేదు. ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. బాలాజీనగర్ కాలనీకి చెందిన వికాస్ (27) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తన కుమారుడు ఈనెల 4న ఫోన్ చేసి తాను మహారాష్ట్రలోని ఓ ఆసుపత్రి వద్ద ఉన్నానని, ఇంటికి వస్తున్నానని చెప్పాడు. తర్వాత ఫోన్ కలవలేదని తల్లి జమున ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా శనివారం మావల సమీపంలోని దేవాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై నిర్మల్ వైపు వెళ్తున్న మహారాష్ట్ర బస్సు డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వెనుకనున్న ఆటో ట్రాలీ, ఆర్టీసీ బస్సు, కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఆర్టీసీ బస్సు అద్దాలు పగిలి ముందు భాగం ధ్వంసమైంది. కాగా బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.





## ఎస్పీ కార్యాలయంలో హోంగార్డు రైజింగ్ డే

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం 63వ హోంగార్డుల రైజింగ్ డే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిల నిర్వహించారు. జిల్లా కేంద్రంలో హోంగార్డులతో కలిసి మొక్కలు నాటి వేడుకలను జరుపుకున్నారు. పోలీస్ భద్రతా చర్యలు హోంగార్డుల పాత్ర కూడా ఎంతో ఉంటుందని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ చేస్తున్న కృషిని తెలిపారు. హోంగార్డులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఉపేందర్ రెడ్డి రాజేష్ మీనా హెూంగార్డులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన మృతదేహం

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన రామగిరి సాయి కుమార్ మాల్టా దేశంలో ఆత్మహత్య చేసుకోగా, 37 రోజుల తర్వాత శనివారం మృ తదేహం స్వగ్రామానికి చేరుకుంది. సాయికుమార్ సమీప బంధువు గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్‌కు చెందిన రాజు గతంలో మాల్టా దేశం వెళ్లివచ్చాడు. రాజు ద్వారా సెర్బియా దేశానికి చెందిన ఏజెంటు సా కుమార్ తోపాటు అనిల్ చెరో రూ.6లక్షల చొప్పున మొత్తం రూ.12 లక్షలు చెల్లించారు. ఆరు నెలల క్రితం అక్కడికి వెళ్లారు. మూడు నెలల టూరిస్ట్ వీసాపై వెళ్లగా ఉపాధి చూపించకుండా, కంపెనీ వీసా ఇవ్వకుండా ఏజెంట్ డబ్బు డిమాండ్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏజెంట్ మోసంతో అక్కడి పోలీసులకు దొరకకుండా దొంగచాటుగా చిన్నచిన్న పనులకు వెళ్లాడు. ఖర్చులకు సరిపోక, ఇంటికి రాలేక చివరకు సాయి కుమార్ అక్కడి అపార్టుమెంటుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణ ప్రభుత్వం, భారత రాయబార కార్యాలయం సహకారంతో మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.





# కక్షిదారులు న్యాయ సేవా సంస్థ సేవలను వినియోగించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య

**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
లోక్ అధాలత్‌లో కేసు లు పరిష్కరించేందుకు కక్షిదారులు ఇరు పక్షాల వారు న్యాయ సేవా సంస్థ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య అన్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో జాతీ య లోక్ అదాలత్ గురించి జిల్లా న్యాయస్థాన సమన్వయ సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థాన ఆదేశాల ప్రకారం ఈ నెల 21 ఆదివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట న్యాయ స్థానాలలో లోక్ అదాలత్ నిర్వహిస్తామని తెలిపారు. మోటర్‌వాహన నష్ట పరిహారం, ఎన్ఐ యాక్టు, క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు పరి ష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయ మూర్తి లాల్ సింగ్, శ్రీనివాస్ నాయక్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎ నిర్మల, డీసీపీ భాస్కర్, అడిషనల్ సీని యర్ సివిల్ జడ్జి రాంమోహన్‌రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కవిత, నిరోశ, ఎక్సైజ్ మెజిస్ట్రేట్ కృష్ణ తేజ, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఉన్నతాధికారులు, సిబ్బంది, ఏసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, దేశ అవసరాలకు సింగరేణి విద్యుత్



## ఎన్టీపీపీ డైరెక్టర్ తిరుమల్ రావు - పవర్ ప్లాంటు పనుల పరిశీలన

**జైపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర, దేశం విద్యుత్ అవసరాలు తీర్చడానికి సింగరేణి సంస్థ మరో ముందడుగు వేస్తూ కొత్తగా మూడో ప్లాంటు నిర్మిస్తోందని సింగరేణి డైరెక్టర్ (ఈఅండం) తిరుమల్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంటు (ఎన్టీపీపీ)ను శనివారం ఆయన సందర్శించారు. ఎన్టీపీపీ విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మించనున్న 800 మెగావాట్ల ప్లాంటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సింగరేణి సంస్థ బొగ్గుపై ఆధారపడేదని, బొగ్గు కొన్నేళ్లకు మార్కెట్‌లో అంతరించి పోతుందని, మార్కెట్ పరంగా పోటీ తత్వం పెరిగిందని, నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలని, సంస్థ మనుగడకు బొగ్గుతో పాటు విద్యుత్ రంగంలో కూడా అడుగుపెట్టిందని తెలిపారు. విద్యుత్ ప్లాంటు అధికారులు సమ్వయంతో పని చేస్తూ ఎన్టీపీపీని అన్నిరంగాల్లో ముందంజలో నిలపాలన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే ప్లాంటు మెరుగైన ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. నిర్ణీత సమయంలో మూడో ప్లాంటు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్మిన్ భవన కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఎన్టీపీపీ నర్సరీలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎన్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎంలు నర్సింహారావు, మదన్మోహన్, అధికారులు పంతులా, మురళీధర్, శ్రీనివాసు, సుధాకర్, దేవేందర్ సింగ్, వీరబ్రహ్మం, కిరణ్ బాబు, చంద్రమణి పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ దేశాల్లోని అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశల సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు గ్రంథాలయ చైర్మన్ అర్జు మంద్ అలీ, అప్పల గణేష్, ఇస్మాయిల్, కృష్ణ వేణి, ఈశ్వర్ నాందేవ్, చిన్ను, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర అడిషనల్ పీసీసీఎఫ్ రత్నాకర్ జోహారి

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
అటవీ సంపదవృద్ధి, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర అడిషనల్ పీసీసీఎఫ్ రత్నాకర్ జోహారి తెలిపారు. అటవీ ప్రాంతాలను పరిశీలించేందుకు జిల్లాలో పర్యటించిన ఆయన శనివారం అటవీశాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ పరిధిలో టైగర్ జోన్ ఏర్పాటుకు పలు గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. పులుల సంరక్షణ, ఎకో టూరిజాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో లక్కను ప్రోత్సహిస్తూ స్థానికులు ఆదాయం పొందేలా



చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అటవీ సరిహద్దుల రక్షణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగు తున్నట్లు తెలిపారు. బాసర జోన్‌లోని కవ్వాల్ టైగర్ అభివృద్ధికి ఇంచార్జీగా తాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అటవీ ప్రాం తంలో పులుల రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో వాటి రక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పూర్తయ్యే వరకు

# ఎంసీసీ కొనసాగుతుంది

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతుండడంతో, చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఒక గ్రామంలో పోలింగ్ పూర్తయిందని మాత్రమే ఎంసీసీ ఎత్తివేయబడదని, సర్పంచ్, ఉపసర్పంచ్ వంటి పరోక్ష ఎన్నికలు పూర్తిగా ముగిసే వరకు ఎంసీసీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికైన సభ్యులకు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని, విజయోత్సవ ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, ప్రకటనలు, అభివృద్ధి హామీలు వంటి చర్యలను తక్షణమే నిరోధించాలని సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ ర్యాలీలు, కార్యక్రమాలు, అభివృద్ధి ప్రకటనలు స్పష్టమైన ఎంసీసీ ఉల్లంఘనేనని కలెక్టర్ గుర్తుచేశారు. జిల్లాలో శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పార్టీలో కష్టపడ్డవారికే సముచిత స్థానం

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆమెను కలిశారు. హైదరాబాద్‌లో శనివారం ఆమెను కలిసిన నేపథ్యంలో జిల్లా రాజకీయాలు, అభివృద్ధిపై పలు అంశాలపై చర్చించారు. 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ప్రజా సమస్యలపై పోరడుతూ పార్టీ కోసం పని చేస్తున్న తనకు పార్టీలో సమూచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మరింత కృషి చేయాలని సూచించారని, పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నట్లు తెలిపారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY